విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 17 జులై 2025 8 పేజీలు

బంగారు కుటుంబాలకు భరోసా ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : పేదరికం నిర్మూలన దిశగా పి4 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధ వారం తిరుపతి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాం బర్ నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, 2లో

పకడ్బందీగా ఆధార్ నమోదు ప్రక్రియను చేపట్టాలి

నగిరి, కుప్పం ప్రాంతంలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు: పకడ్బందీగా ఆధార్ నమోదు ప్రక్రియను చేపట్టండి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆధార్ నమోదు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రతి భారతీయ పౌరునికి ఆధార్ తప్పనిసరి అని, ఆధార్ తో చాలా అంశాలు ముడిపడి ఉన్నాయని, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు ఆధార్ అనుసంధానంగా ఉందని, ఆధార్ నమో దులో పొరపాట్లకు తావులే కుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. 2011 నుండి ఆధార్ నమోదు నిరంతర ప్రక్రి యగా కొనసాగుతున్నదన్నారు. జిల్లాల ప్రత్యేకంగా కుప్పం, నగిరి నియోజక వర్గాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు, వైద్య, విద్య, ఐసిడిఎస్, గ్రామ, వార్డు సచివాలయాల శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు, రాష్ట్ర స్థాయిలో మన జిల్లా 58 శాతం ఉన్నదని 0-5 సంవత్సరాల పిల్లలు, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల వరకు అంగన్వాడి కేంద్రాలలో ఉండే పిల్లలు నమోదు అయినారా లేరా పరిశీలించాలని ఐసిడిసి అధికా రులను ఆదేశించారు. సెప్టెంబర్ నెల నాటికి జిల్లాలో ఆధార్ నమోదు వంద శాతం ఉండాలి, బర్త్ సర్టిఫికెట్ జారీ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటిం చాలని తెలిపారు త్వరలో సంబంధిత ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపాలిటీ కమిష నర్లతో ప్రత్యేక సమీక్షన మావేశం నిర్వహి ంచడం జరుగుతుందని తెలిపారుజిల్లాలో మొత్తం 226 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయని, అందులో 117 గ్రామవార్డు సచివాలయాలు, 7 ఈ - సేవా సెంటర్ లు, 9 పోస్ట్ ఆఫీసులు, 9 బి ఎస్ ఎన్ ఎల్ ఆఫీసులు, 14 బ్యాంక్ లు, 34 వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయ ద్వారా ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్ డేషన్ ప్రక్రియ 2లో

నగర మహాసభలను జయప్రదం చేయండి

నగర మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాక

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి

విశాలాంధ్ర - తిరుపతి : ఈనెల 18న సిపిఐ తిరుపతి నగర 14వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు. ఈరోజు ఉదయం 10 గంటలకు మహాసభల విజయవంతం చేయాలని కోరుతూ కార్మికులకు ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి మురళి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ, దున్నే వాడికి 2లో

శ్రీవారి ఆలయంలో..

శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. తిరుమల పెద్దజీయ ర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్ నాయుడు, ఈవో జె.శ్యామల రావు పాల్గొన్నారు.ముందుగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయ దేవేరులతో కూడిన శ్రీ మలయప్ప స్వామి వారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. 2లో

బంగారు కుటుంబాలకు భరోసా ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి) ట్రైన్ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ మార్గదర్శకులతో కలిసి పి4 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పి4 కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలోని బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. టాప్ 10% వాళ్ళు బాటమ్ 20% గల బంగారు కుటుంబాలను గుర్తించి వారికి అవసరాల మేరకు విద్య, నైపుణ్యం తదితర వారికి కావాల్సిన అవసరాలను కల్పించడం, భరోసా ఇచ్చేలా చూడాలని తెలిపారు. బంగారు కుటుంబాలతో మార్గదర్శకులు దీర్ఘకాలిక సంబంధం కలిగి వారికి అండగా ఉండాలని తెలిపారు. ఈ నెల 19వ తేదీ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లాకు రానున్నారని, ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శ కులతో రాష్ట్ర ముఖ్యమంత్రి పరస్పర చర్య కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య,తాజ్ హోటల్, రాస్, అమరరాజా, రోటరీ క్లబ్, పాయ్ వైస్రాయ్ హోటల్ కు సంభందించిన ప్రతినిధులు మార్గదర్శకులు తదితరులు పాల్గొన్నారు.

నగర మహాసభలను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) భూమి, అందరికీ సమాన విద్య, వైద్యం ప్రతి ఒక్కరూ నివాసము ఉండడానికి గూడు, కూడు,గుడ్డ నినాదంతో పోరాటం చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అని అన్నారు. తిరుపతి నగరంలో పేదలకు ఇల్లు పంచి 24 ఖాళీలు నిర్మించిన చరిత్ర సిపిఐదేనని అన్నారు. తిరుపతి నగరంలో డ్రైనేజ్ సమస్య పరిష్కారం చేయాలని, రుయా ప్రసూతి హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, టీటీడీ నిధులు 10 శాతం తిరుపతికి కేటాయించాలని, టీటీడీలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్లు భూమి ఇచ్చి, నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని నినాదంతో ఈ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈనెల 18వ తేదీన ఉదయం 10 గంటలకు ఆటోనగర్ కృష్ణారెడ్డి స్తూపం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించి 19న ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి హాజరవుతున్నారని కావున పెద్ద ఎత్తున ప్రజలు కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఆణివార ఆస్థానం

(మొదటి పేజీ తరువాయి) మరో పీఠంపై స్వామివారి సర్వ సైన్యాధ్యక్షుడైన శ్రీ విష్వక్సేనులవారు దక్షిణాభిముఖంగా వేంచేపు చేశారు. అనంతరం ఆనంద నిలయంలోని మూల విరాట్టుకు, బంగారు వాకిలి వద్ద ఆస్థానంలో వేంచేపు చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు.అనంతరం పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకొని మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా విచ్చేశారు చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈవో, ఇతర ఉన్నతాధికారులు వెంట వచ్చారు. నాలుగు పట్టు వస్త్రాలను మూలవిరాట్టుకు అలంకరించారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి మలయప్పస్వామి వారికి, మరొకటి విష్వక్సేనులవారికి అలంకరించారు.తదనంతరం శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు తమ తలకు శ్రీవారి పాద వస్త్రంతో "పరివట్టం"(చిన్న పట్టుగుడ్డ) కట్టుకొని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి 'నిత్యైశ్వర్యోభవ' అని స్వామివారిని ఆశీర్వదించారు. ఆ తరువాత అర్చకులు పెద్ద జీయర్ గారికి, చిన్న జీయర్ గారికి, టీటీడీ తరఫున ఈవోకి 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలించారు. "రూపాయి" హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసిందివార్షిక లెక్కలు ప్రారంభించిన రోజు :సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చింది. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టీటీడీ వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి ఏప్రిల్ నెలలకు మార్చారు. సాయంత్రం పుష్పపల్లకిపై స్వామి, అమ్మవారు నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, భాను ప్రకాష్ రెడ్డి, నరేష్ కుమార్, శాంతా రామ్, సదాశివరావు, జంగా కృష్ణమూర్తి, జానకి దేవి, మహేందర్ రెడ్డి, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మండల మహాసభలను జయప్రదం చేయండి

రేణిగుంటలో కరపత్రాల విడుదల

విశాలాంధ్ర - తిరుపతి : భూమికోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం వందేళ్ళ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ రేణిగుంట మండల 12 వ మహాసభలు ఈనెల 19,20 తేదీ లు నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభల ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు వై ఎస్ మణి అన్నారు రేణిగుంటలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల 12 వ మహా సభల కరపత్రాలను పార్టీ సభ్యులతో కలిసి విడుదల చేశారు ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేదలకు అండగా కార్మికుల హక్కులు కాపాడటంలో పేదలను సమీకరించి సంఘాలు పెట్టి సమస్యలను పరిష్కారంలో వీరోచితమైన పోరాటాలు చేసిందని ఆ రకంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో పౌర హక్కులు కాపాడటంలో ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కాలనీలా అభివృద్ధి కోసం కార్మిక హక్కులు కాపాడటం కోసం అనేక పోరాటాలను నిర్వహించింది భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ రేణిగుంట మండలంలో ఇల్లు లేని పేదలను సమీకరించి ఇళ్ల స్థలాలను ఏర్పాటు చేసి కాలనీల నిర్మాణం చేపట్టింది అలాగే భవన నిర్మాణ కార్మికులకు భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి ప్రమాదాలు జరిగిన వారికి ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని ఏఐటీయూసీ సాధించి పెట్టింది అదేవిధంగా ఆటో కార్మికులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా అండగా ఉంటూ నూతన ట్రాన్స పోర్టు చట్టానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలను సాగిస్తోంది పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించడంలోనూ జీతాలు పెంపులోనూ విశేషమైన కృషి చేసిందినివాస ప్రాంతాలలో వారికి ఎలాంటి కష్టం వచ్చినా ఇబ్బంది వచ్చినా మురికివాడాలలో సిమెంటు రోడ్ల కోసం సైడ్ కాలువల కోసం రేషన్ కార్డుల కోసం ఆధార్ కార్డు కోసం అండగా ఉంటూ పేదలను సమీకరించి అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి పేదవారికి అండగా ఎర్రజెండాలు నిలపడంలో సిపిఐ పార్టీ విశేషమైన కృషి సాధించింది అలాంటి భారత కమ్యూనిస్టు పార్టీ రేణిగుంట మండల 12 వ మహాసభ ఈనెల 19,20 తేదీలలో రెండు రోజులపాటు రేణిగుంట పంచాయతీలో జరుపుతోంది మండలంలో ఉన్న అనేక గ్రామాల నుండి భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు . ఈ మహాసభల నిర్వహణకు అలాగే ఆగస్టు 3 4 5 తేదీల్లో సూళ్లూరుపేటలో జరిగే జిల్లా మహాసభలకు ఆగస్టు 23వ తేదీన ఒంగోలు పట్టణంలో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర మహాసభలకు పెద్ద ఎత్తున రేణిగుంట మండలం నుండి పార్టీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు హాజరవుతున్నారు ఈ మహాసభల నిర్వహణకు హార్దిక ఆర్థిక సహాయ సహకారాలు అందించి భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాము.ఇంకా ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వి.కార్తిక్ .సీనియర్ నాయకులు మురళి .సుబ్బరాజు . సెల్వ .రమణ .శివగామి .మణి .తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు

త్వరలో కుప్పానికి హంద్రీ నీవా నీరు

- కుప్పం ప్రజలకు తీరనున్న సాగు, త్రాగునీరు సమస్య
- హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా రాయలసీమ జిల్లాలకు 40 టీఎంసీల నీరు
- 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం
- పాడి పంటలతో పచ్చగా మారనున్న రాయలసీమ

విశాలాంధ్ర - కుప్పం : హంద్రీనీవా సుజల స్రవంతి ఎన్నో ఏళ్ల కల నేడు సిఎం చంద్రబాబు సారథ్యం లో తీరనున్నది అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా.కంచెర్ల శ్రీకాంత్ అన్నారు. కరవు నేల పులకరిస్తుంది. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్టుకు కేటాయించిన 40 టీఎంసీల నీరు తో కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల ప్రజల తాగు,సాగునీటి కష్టాలు అన్ని తీర్చనున్నాయి అన్నారు. రాయలసీమను పచ్చగా పాడి పంటలతో చేయాలన్న సంకల్పంతో తెలుగు దేశం ప్రభుత్వం పనిచేసింది అని అన్నారు . సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో హంద్రీ నీవాకు అన్న ఎన్టీఆర్ శ్రీకారం చుడితే నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించి పనులు పూర్తి చేశారు. కాలువల సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెంచేలా హంద్రీ నీవా ప్రాజెక్టులో ఫేజ్ - 1, 2 కింద 554 కి. మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు మొత్తం రూ.3,873 కోట్లు ఖర్చు చేశాం. కాలువ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరిగింది. ఈ విస్తరణతో అదనంగా 1,600 క్యూసెక్కుల నీటిని తరలించే సామర్థ్యం కల సిద్ధమైంది. నెలకు దాదాపు 4.27 టీఎంసీల చొప్పున నాలుగు నెలల వరద కాలంలో అదనంగా 17.10 టీఎంసీల నీటిని తీసుకునేందుకు అవకాశం ఈ విస్తరణ పనుల ద్వారా కలిగింది. 2014 - 2019 మధ్య కాలంలో రాయలసీమ సాగు నీటి ప్రాజెక్టులకు రూ.12,441 కోట్లు ఖర్చు చేస్తే... అందులో హంద్రీ నీవాకు రూ.4,182 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు పూర్తి చేశారు.కాలువను వెడల్పు చేసే పనులు ఏప్రిల్ 2017లో చేపట్టి, గొల్లపల్లి రిజర్వాయర్, మడకశిర బ్రాంచ్ కాలువ పనులు 2016-17లో పూర్తి చేశారు. ప్రతి సంవత్సరం సుమారు 3 నుంచి 3.36 లక్షలకు పైగా కార్లు నేడు ఉత్పత్తి అవుతున్నాయంటే హంద్రీనీవా ద్వారా గొల్లపల్లి రిజర్వాయర్ నుంచే నీరివ్వడం వల్లే జరిగింది అన్నారు. కియా పరిశ్రమ అనంతపురం జిల్లాకు రావడం వల్ల చుట్టుపక్కల 100 కి.మీ. మెర భూముల ధరలు 10 రెట్లు పెరిగాయి. ఇదంతా చంద్రబాబు హంద్రీనీవాకు నీరు ఇవ్వడం వల్లే సాధ్యం అయింది అన్నారు. ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి రాయలసీమను ఏడారిగా మార్చేశాడు. కరువు తాండవించి ఊర్లకు ఊరే ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళాయని అన్నారు. త్వరలో నూతన టెక్నాలజీ లతో రైతులకు పలు కార్యక్రమాలు ద్వారా ఇరిగేషన్ కు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎ పి ఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్ పి.ఎస్.ముని రత్నం, పార్టీ విస్తరణ విభాగం అధ్యక్షులు , రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో వైభవంగా ఆణివారి ఆస్థానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీసంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో బుధ వారం ఆణివారి ఆస్థానాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల, అర్చనలు వంటి నిత్య కైంకర్యా లను నిర్వహించారు. అనంతరం రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారిని పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం తిరుమల తిరుపతి వారి ఆనవాయితీ ప్రకారం స్వామివారికి వెండితో తయారు చేసిన ఈగల దండ, ఆణివారి మాల) తో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్కుమార్, వేద పండితులు శభరీష్, రమేష్,గోపాలచారి,షరాబ్ బాబుసురేష్ పలువురు టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

అధైర్యపడకండి.. అండగా ఉంటా..!

భాస్కర్ నా సొంత మనిషి - చెవిరెడ్డి బిడ్డలకు జగనన్న భరోసా

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : అక్రమ కేసులు పెట్టారు.. జైలుకు పంపారని అధైర్య పడకండి.. అండగా నేనున్నాను.. భాస్కర్ నా సొంత మనిషి.. ఈ దొంగ కేసులు ఏమీ చేయలేవు.."అంటూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెవిరెడ్డి బిడ్డలకు భరోసా కల్పించారు. విజయవాడలోని తాడేపల్లి నివాసంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు జగనన్నను కలిశారు. ఏపీ లిక్కర్ స్కాం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం, అదే కేసులో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని నిందితునిగా చేర్చడం వంటి అంశాలపై చర్చించిన జగన్ మీరు ధైర్యంగా ఉండండి, న్యాయ పరంగా పోరాడుదాం.. మీకు నేను, పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. మీరేమాధైర్యం,మీమాటే మాకు బలం, మీ పోరాటమే మాకు స్ఫూర్తి జగనన్న.. అంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు బదులివ్వడంతో జగనన్న వారి భుజం తట్టి చిరునవ్వులు చిందించారు.

టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని ఆలత్తూరు పంచాయతీ టీటీ కండిగ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయా ణాలు పథకమును కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా డీఎస్సీ ద్వారా ఆగస్టులో 16,347 మందికి ఉపాధ్యాయ పోస్టులు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోజుకు 18 గంటలు పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళుతున్నారని ప్రజలకు వివరిం చారు. మండుట ఎండలో ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యేకు మహిళలు కర్పూర హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యువత థామస్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే వెంట జిడి నెల్లూరు జనసేన ఇన్చార్జ్ పొన్న యుగంధర్, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి జనార్దన్ రాజు, కృష్ణాపురం డ్యాం చైర్మన్ అన్నామలై, టిడిపి నాయకులు రవి యాదవ్, వాసుదేవ రెడ్డి, జగన్నాథం, కే ప్రసాద్, శ్రీనివాసులు యాదవ్, ఏకాంబరం, భాస్కర్, మోహన్, వేలాయుధం, రుక్కు బాబు, దయానిధి, పరంధాం, అమ్ములు, ఎమ్మెల్యే సోదరులు రాజా, యోనా, గణేష్ రాజు, సురేష్ రాజు, సోమశేఖర్ యాదవ్, వెంకట ముని, మురళీమోహన్, సోమశేఖర్, పొద్దుటూరు రాజా, పా సం ప్రకాష్, చంగల్ రాయులు, హేమంత్ రెడ్డి, తంగవేలు, రాంబాబు రెడ్డి, బిజెపి నాయకులు రామిశెట్టి రాజశేఖర్ టిడిపి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం వితరణ

విశాలాంధ్ర - కార్వేటినగరం : శ్రీ రంగరాజపురం మండలం కొక్కుమడుగు గ్రామానికి చెందిన మురళీధర్ రెడ్డి కుమారుడు శ్రీస్తు శేషులు అశ్విని రెడ్డి జయంతి సందర్భంగా బుధవారం రాస్ వృద్ధాశ్రమ నందు అన్నదానము, స్వీట్లు పండ్లు, వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమనాథరెడ్డి, జి లోకనాథ నాయుడు, గణేష్ రెడ్డి, చిన్ని, శీను, మురగయ్య, పర్యవేక్షకులు ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ కాళోజి

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో డాక్టర్ బద్రి పీర్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : స్థానిక ఎస్.కే.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ బద్రి పీర్ కుమార్ ఇటీవల తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తన పేరు నమోదయినందుకు, అలాగే జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో పద్మ డా? నందమూరి తారకరామారావు , భారత రత్న పి.వి నర్సింహారావు జయంతి ఉత్సవాలు-2025 పురస్కరించుకుని డాక్టర్ బద్రి పీర్ కుమార్ ఎన్.టి.ఆర్. జాతీయ అవార్డు పొందినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శివ ప్రసాద్ తోటి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆయనకు అభినంద నలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శివ ప్రసాద్ మాట్లా డుతూ డాక్టర్ పీర్ కుమార్ గత 25 సంవత్సరాలుగా అర్థశాస్త్ర అధ్యాపకుడిగా పనిచే స్తూనే నటనపై మక్కువ చూపుతూ టీవీ, నాటక రంగంలో నటిస్తూ రచయితగా కూడా గుర్తింపు పొందడంతో ఈ మధ్య కందుకూరి విశిష్ట పురస్కారము లభించిందని అదేవి ధంగా ప్రస్తుతం ఎన్టీఆర్ జాతీయ అవార్డు రావడంతో తన బాధ్యత మరింత పెరుగు తుందని, విద్యా , కళారంగానికి తన వంతు సేవలు అభినందించదగినవని కొని యాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ గోవిందు సురేంద్ర, డాక్టర్ కే.కోటేశ్వరరావు, శ్రీ శ్రీధర్ శర్మ, కే. రవిరాజు, శ్రీమతి లక్ష్మీ హిమబిందు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి నగర 14వ మహాసభలను జయప్రదం చేయండి: చంద్రశేఖర్ రెడ్డి పిలుపు

తిరుచానూరులో కరపత్రాల విడుదల విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - తిరుపతి : భూమికోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం వందేళ్ళ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి నగర 14వ మహాసభలు ఈనెల 18వ తేదీన ఆటోనగర్లో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభ ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి అన్నారుతిరుచానూరులో భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి నగల మహాసభ కరపత్రాలను పార్టీ సభ్యులతో కలిసి విడుదల చేశారు ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేదలకు అండగా కార్మికుల హక్కులు కాపాడటంలో పేదలను సమీకరించి సంఘాలు పెట్టి సమస్యలను పరిష్కారంలో వీరోచిత మైన పోరాటాలు చేసిందని ఆరకంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో పౌర హక్కులు కాపాడటంలో ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కాలనీల అభివృద్ధి కోసం కార్మిక హక్కులు కాపాడటం కోసం అనేక పోరాటాలను నిర్వహించింది భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారుఅలాగే తిరుపతిలో రౌడీయిజంకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగించింది. అనేక కాలనీలలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అనేక పోరాటాలు సాగించిందని ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు భూ పోరాటాలు తిరుపతి పరిసర ప్రాం తాల్లో 26 కాలనీల నిర్మాణం చేపట్టిన ఘనత సిపిఐది అని అలాగే పేదలందరినీ సమీకరించి సంఘాలు పెట్టింది ఆటో కార్మి కులకు అండగా నిలిచింది టాక్సీ వీధి వర్తక వ్యాపారస్తుల సమస్య లపై పోరాటాలు సాగించింది సిపిఐ అని అలాంటి సిపిఐ నగర 14వ మహాసభలు ఈనెల 18వ తేదీ శుక్రవారం ఆటోనగర్ లో నిర్వ హించడం జరుగుతుందని ఈ ఆటో నగర్‌లో జరిగే నగర మహాసభలకు సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు కాంగ్రెస్ రెడ్డి జిల్లా నాయకులు ఈ యొక్క మహాసభల్లో పాల్గొంటున్నారు ఈ మహాసభ లో గడిచిన మూడు సంవత్సరాల కాలంలో తిరుపతి పరిసర ప్రాంతాలలో చేసినటువంటి పోరాటాలు సమీక్షించుకొని రానున్న కాలంలో చేపట్టాల్సిన పోరా టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సాగించాల్సిన సమరాలకు యావత్తు ప్రజానీకాన్ని సన్నద్ధం చేసేందు కోసం తిరుపతి నగర అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఈ మహాసభల్లో చర్చించడం తీర్మానిం చడం జరుగుతుందని యావత్తు ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని భారత కమ్యూని స్టు పార్టీ 14వ మహాసభ జయప్రదానికి కృషి చేయాలని వారు కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో తిరుచా నూరు పార్టీ కార్యదర్శి ఎం.ఆర్.పల్లి శ్రీనివాసులు కనకరాజు పర్వీన్ నగేష్ వెంకటేష్ దామి నేడు శ్రీనివా సులు దుర్గారావు మీరా సాహెబ్ వెంకటరత్నమ్మ శ్రీని వాసులు విష్ణు ప్రియ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో ఎమ్మెల్సీ ఆలపాటి

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (రాజా) బుధవారం దర్శించుకున్నారు. ఆలయం వద్ద సూపరింటెండెంట్ రమేష్, ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి, ఆలయ అర్చకులు ఎమ్మెల్సీకి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, దర్శనా నంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు రాజాకు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ అధికారులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్త మున్సిపల్ ఎంప్లాయిస్ మరియు కార్మికుల సమ్మెలో భాగం గా సూళ్లూరుపేట మున్సిపాలిటీ కార్మికులు బుధవారం సమ్మె ధర్నా ప్రారంభించారు. మున్సిపల్ ఆఫీసు నుండి ఆర్టీసీ బస్టాండ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వ హిం చారు. ఈ సమావేశంలో గత సమ్మెలో ప్రభుత్వ హామీ లన్నీ అమలు పరచాలని సీఐటీయూ లక్ష్మయ్య రిటైర్మెంట్ బెని ఫిట్స్ ఎక్స్ గ్రేషియో ఏడు లక్షలు 62 ఏళ్లకు రిటైర్మెంట్ దహన సంస్కారం ఖర్చులు 20 వేలు మున్సిపల్ కార్మికు లం దరికీ అమ్మవడి రిటైర్ అవుతున్న కార్మికుల పిల్లలకు ఉద్యో గాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులను బల వం తం చేసినా, పోటీ కార్మికులకు దింపి అలజడి సృష్టిస్తే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిఐటియు టౌన్ సెక్రటరీ రియాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికు నాయకులు రామయ్య, వెంకటరత్నం, చిన్నయ్య, మురళి, రాజాబాబు, ఎస్ఎఫ్ఐ నాగరాజు తదితర మున్సిపల్ వర్క ర్స్, సిఐటియు నాయకులు సామ్యూల్ , అక్బర్ ఫయాజ్, ఆటో కార్మికులు సంఘీభావం తెలిపారు.

తుడా చైర్మన్‌ని కలిసిన ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ అభిజిత్ కుంతే

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాలర్స్ దివాకర్ రెడ్డి ని 4 వ ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్, ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత అభిజిత్ కుంతే మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ ను అభినందించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చెస్ అభివృద్ధికి డాలర్స్ దివాకర్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.. దివాకర్ రెడ్డి సహాయ సహకారాలతో జిల్లా నుంచి జాతీయ అంతర్జాతీయ చెస్ మాస్టర్లు ఎదిగారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చెస్ పై శిక్షణ ఇచ్చేం దుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సుముఖంగా ఉన్నారని తెలియ జేశారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశా లల్లో త్వరలో విద్యార్థులకు చెస్ పై శిక్షణ అందించనున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో ఆంధ్ర చెస్అసోసియేషన్ నుంచి కెవివి శర్మ పాల్గొన్నారు.

ఫల సరుకులు పంపిణీ



విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని డి. ఎన్.ఆర్ కమ్యూనిటీ హాల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వై. జేపి , టౌన్ క్లబ్ సేవ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు ఫల సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా వరిది రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దాతగా వ్యవహరించారు.మురళి నాయుడు ఐదు వేల రూపా యలను అందచేశారు. ఈ సందర్భంగా వైస్ డిస్ట్రిక్ట్ గవ ర్నర్ ఆర్.వి.రావు మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిది అన్నారు. యువత సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్ర మం లో క్లబ్ సభ్యులు సుధాకర్ , మురళి కృష్ణ , స్వామి , శ్రీనివాస్ యాద వ్ ,వెంకయ్య , గురునాథం , రవీంద్ర రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజారోహణం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణంలోని విజానగిరిపై వెలసిన శ్రీవల్లీ, దేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద కలశ స్థాపన చేసి పండితులు వేదమంత్రాలు పఠించారు. ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్, అభిషేక గురుకుల్ సురేష్ గురుకుల్, వేదపండితులు వీవీఎస్ ప్రసాద్ శర్మ, ఏఈవో విద్యాసాగర రెడ్డి, ఆలయ తనిఖీ అధికారి వెంకటస్వామి, సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ వేడుకలను పురస్కరించుకుని ఉదయం శ్రీవల్లీ,దేవసేన సమేత చెంగల్వరాయస్వామిని వెండి అంబారీపై పురవీధుల్లో ఊరేగించారు. మంగళ వాయిద్యాలు మేళ తాళాల మధ్య పురవీధుల్లో ఊరేగుతున్న స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారం

7వ అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్

విశాలాంధ్ర-గూడూరు: మధ్యవర్తిత్వం మీడియేషన్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఈ నెల 10వ తేదీ నుండి కక్షిదారులకు పలు రకాలుగా అవగాహన కల్పిస్తున్నామని గూడూరు ఏడవ అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని కోర్టు భవనం నుండి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వం ప్రాముఖ్యతను తెలియజేస్తూ జడ్జిలు లాయర్లు అవగాహన ర్యాలీ నరసింగ రావుపేట ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం వల్ల త్వరితగతిన కేసులు పరిష్కరించుకోవచ్చని డబ్బు సమయాన్ని ఆదా చేసుకోవచ్చు అని తెలిపారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సబ్ జడ్జిలు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లమేడులో 'సుపరిపాలనలో తొలి అడుగు'

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండలంలోని పిల్లమేడు, దయనేడు లో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులు గురించి వివరించారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, లెక్కల మురళీనాయుడు, చింతపట్ల భాస్కర్ నాయుడు, డి.బాలకృష్ణ, జి.బాలకృష్ణ, వెంకటసుబ్బయ్య, వెంకటాచలం, సురేష్,పి. కొండయ్య, పి.బాలరాజు,రామానాయుడు, కమల్, భాస్కరయ్య, గున్నయ్య, చలపతి, చంద్రారెడ్డి, కొండల రామచంద్రనాయుడు, విజయకుమార్, రాజేంద్ర, బాబు తదితరులు పాల్గొన్నారు.

తిరుచ్చి పై సుందరరాజస్వామి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీ సుందరరాజ స్వామివారు బుధవారం బంగారు తిరుచ్చి పై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రం ఉత్తరాభాద్ర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామి ఉత్సవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం శ్రీ సుందరరాజస్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి బంగారు తిరుచ్చిపై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు ఉభయ దేవేరులతో కలసి బంగారు తిరుచ్చి పై కొలువుదీరి ఆస్థాన మండపంలో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. వర్షం కారణంగా ఊరేగింపు రద్దు చేసిన ఆలయ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్‌లు రమేష్, ప్రసాద్, ఏవిఎస్వో రాధాకృష్ణ మూర్తి, ఇన్స్పెక్టర్లు సుబ్బారాయుడు, చలపతి, సుభాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అలిమేలుమంగాపురం గ్రామంలో డెంగీ కలకలం

నలుగురికి డెంగీ సోకినట్లు వైద్యులు ప్రాథమిక నిర్ధారణ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం అలిమేలు మంగాపురం గ్రామంలో డెంగీ కలకలం రేగింది. నలుగురికి డెంగీ లక్షణాలు ఉన్నట్టు ప్రాథమికంగా బయటపడడంతో గ్రామ సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి సమాచారాన్ని మంగళవారం సాయంత్రం దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు ఇచ్చారు. వెంటనే వైద్యులు స్పందించడం జరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం ఏఎం పురం గ్రామంలో దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి డెంగీ వ్యాధికి సంబంధించిన రాపిడ్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో నలుగురికి డెంగీ లక్షణాలు ఉన్నట్టు బయటపడింది. ఇందులో గీత, గోవిందమ్మకు డెంగు ఉన్నట్టు తుది పరీక్షల్లో తేలింది.మిగిలిన వెంకటరెడ్డి, అభిరామి కి రాపిడ్ వైద్య పరీక్షలు డెంగీ లక్షణాలు కనిపించగా వీరిని తుది పరీక్షల కోసం పెద్ద ఆసుపత్రికి పంపించారు. డెంగీ నిర్ధారణ ఇద్దరికీ ప్రాథమిక వైద్య చికిత్స అనంతరం పెద్దాసుపత్రి రెఫర్ చేశారు. ఒక చిన్నారి పాపను సూళ్లూరుపేటలోని బాలిక శిశు సంరక్షణ కేంద్రానికి పంపడం జరిగినది. ఇప్పటికే గ్రామంలో దాదాపు 20 మంది విష జ్వరాలు బారిన పడి మంచం పట్టారు. ఈ క్రమంలో వైద్య బృందం ఇండ్లను సందర్శించి జ్వర పీడితులకు వైద్య చికిత్స అందించారు. మరోపక్క దోమలు నివారణకు గాను గ్రామంలో సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్, తిరుపతి సబ్ యూనిట్ అధికారి మోహన్ పర్యవేక్షణలో మలాథిన్ మందును మురుగు నీరు నిల్వ ఉన్నచోట, డ్రైనేజీ కాలువలు,ఇండ్ల వద్ద నీరు నిల్వ ఉన్నచోట స్ప్రే చేయడం జరిగింది. తద్వారా లార్వాలను అరికట్టవచ్చునని వైద్యుల పేర్కొన్నారు. పైగా దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న దృశ్య కాచి వడగట్టిన నీటిని తాగాలని వైద్యం సూచించారు. తాగునీటిని క్లోరినేషన్ తప్పక చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కోరారు. కాగా అలివేలు మంగాపురం గ్రామంలో పలువురికి డెంగీ లక్షణాలు బయటపడటంతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంటుంది. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచులు దామోదర్ రెడ్డి, మునస్వామి యాదవ్ జనసేన మాజీ మండల కో ఆర్డినేటర్ సాయికుమార్ రెడ్డి, డిల్లీబాబు యాదవ్, దాసుకుపం పిహెచ్సి ఎంపి హెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, ఎంపిహెచ్ఎస్ మురళి, ఎంఎల్హెచ్పి సౌమ్య,ఏఎన్ఎం రేణుక, ఆశావర్కర్లు బుజ్జమ్మ, మీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంట కోతపై అవగాహన కలిగి ఉండాలి: ఏవో షణ్ముగం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పంటలు కోత దశకి వచ్చినప్పుడు పంట కోత ప్రయోగాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి రైతులుకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారి షణ్ముగం తెలిపారు. మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో బుధవారం మండలానికి బదిలీపై వచ్చిన వి.ఏ.ఏ, వి.హెచ్.ఎ లకు వ్యవసాయ శాఖ సిబ్బందితో పంట కోత ప్రయోగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఏ.ఎస్.ఓ రమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ రైతులకు పంట కోత ప్రయోగాల ద్వారా రైతులు పంట దిగుబడిన పెంచడానికి అవసరమైన పద్ధతులను తెలుసుకోవచ్చు పంట కోత ప్రయోగాలపై పంటను ఎంపిక చేయాలి పంటపై ప్రయోగం ఎంపిక చేసుకోవడం ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవడం కోత కోసం ఫలములు ఒక చిన్న ప్రాంతాన్ని ఇప్పుడు చేసుకోవాలన్నారు. పంట కోత ప్రయోగం ద్వారా మొత్తం ఫలం దిగుబడిని అంచిన వేయాలన్నారు దీనివల్ల పంట అమ్మకం నిల్వ మరి తదుపరి పంట ప్రణాళిక ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ ఉద్యాన సహాయకులు వ్యవసాయ విస్తరణ అధికారి రేవతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-చిత్తూరు: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చిత్తూరు జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ బి.సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. మంగళవారం చిత్తూరు లో జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీని ఎన్నుకున్నారు. జిల్లా ఉద్యోగుల సంఘ చైర్మన్‌గా గుణశేఖర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా కిరణ్, వైస్ చైర్మన్ లుగా గణేష్, మధుసూదన్ నాయుడు, మహేంద్ర, ధనుంజయ ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా సంధ్యారాణి, విశ్వనాథన్, సంయుక్త కార్యదర్శులుగా వెంకటరమణారెడ్డి, పరదేశి, కిరణ్, రామ్మూర్తి, కార్యవర్గ సభ్యులుగా రాకేష్, మనోహర్, పరదేశి, మురళీకృష్ణ, మహేశ్వరి చంద్రమోహన్, వెంకట ముని, కవిత, రాఘవ లను ఎన్నుకున్నారు.

వైకల్యాలను నయం చేయడానికే ఫిజియోథెరపీ చికిత్స

నర్సుల శిక్షణలో కమ్యూనిటీ వైద్యశాల ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సురేఖ

విశాలాంధ్ర-సత్యవేడు: వైకల్యాలను నయం చేయడానికె ఫిజియోథెరపీ చికిత్స అని సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సురేఖ చెప్పారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఫిజియోథెరపీ చికిత్స, పరికరాల వినియోగంపై ఆమె నర్సులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్టు సురేఖ మాట్లాడుతూ ఫిజియోథెరపీ శిక్షణ భౌతిక చికిత్స అన్నారు.కదలలేని స్థితిలో ఉన్న అవయవాల కదలికలను మెరుగుపరచడానికి ఇది ఒక వైద్య విధానం అన్నారు. ఫిజియోథెరపీ చికిత్స వల్ల శారీరక పనితీరును పెంచవచ్చునన్నారు. ఫిజియోథెరపీ చికిత్స ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సంబంధిత స్టాఫ్ నర్స్ లకు శిక్షణ ఇస్తున్నట్టు గుర్తు చేశారు. ఇందులో భాగంగానే బుచ్చినాయుడు కండ్రిగ, ఏంపేడు, కోవనూరు, వరదయ్యపాలెం, దాసుకుప్పం, పిచ్చాటూరు, చిన్నపాండూరు తదితర ఆరోగ్య కేంద్రాలకు ఫిజియోథెరపీ పరికరాలను పంపిణీ చేసినట్టు వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4:00 వరకు శిక్షణ కొనసాగుతోంది. రెండో రోజు శిక్షణలో ఏడుగురు స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి విశేష స్పందన

విశాలాంధ్ర-గుడిపాల: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన గుడిపాల మండలంలోని పానాటూరు, గొల్ల మడుగు, బొమ్మసముద్రం, మరకాల కుప్పం గ్రామపంచాయతీల పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళలు, రైతులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై ఆరా తీసి సంబంధిత అధికారులను సత్వర చర్యలకు ఆదేశించారు. పర్యటనలో భాగంగా అనుపు గ్రామంలో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును ఎమ్మెల్యే జగన్ మోహన్ ప్రారంభించారు. అనంతరం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు సుబ్బానాయుడు, సోసైటీ చైర్మన్ ప్రతాప్ నాయుడు, అనిల్, బాలాజీ నాయుడు, నాగరాజు యాదవ్, సుమతి, హరి, మాజీ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రముఖులను కలిసిన అయితా మురళీకృష్ణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయవాడలో పలువురు ప్రముఖులను బుధవారం ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యదర్శి, దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల సలహామండలిమాజీ సభ్యుడు అయితా మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. అందులో భాగంగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు మాధవ్, పార్టీ సంఘటనా కార్యదర్శి మధుకర్, ఎమ్మెల్సీ సోము వీర్రాజును వేర్వేరుగా కలిశారు. వారిని ముక్కంటి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం లోని మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో భాగంగా బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులు బాలాజీ నాయుడు, జయచంద్ర నాయుడు, గణపతి మరియు బోధనేతర సిబ్బంది దేవరాజులు, రేష్మాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ సురేష్ బాబులు దుశ్శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుమలత మాట్లాడుతూ గురువులు లేని సమాజాన్ని నిర్మించడం అసాధ్యమని, విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే నిస్వార్థంగా పనిచేసే గురువులు ఈ దేశానికి చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ రామయ్య, ఉపాధ్యాయులు వెంకట సిద్దులు, ఆదికేశవులు, రామమూర్తి, సుల్తాన్, నీరజ, విమలా విక్టోరియా, ప్రమోదిని, బాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

సుబ్బురాయల్‌కు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీడీపీ శ్రీకాళహస్తి మండల తెలుగు యువత నాయకుడు వీరశెట్టి సుబ్బురాయల్ తన జన్మదినం సందర్భంగా ఊరందూరులో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డిని కలిశారు. అక్కడ కేక్ కట్‌చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు సుబ్బురాయల్‌ను సత్కరించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగినేని చెంచయ్యానాయుడు పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చిపై ఊరేగిన సూర్యనారాయణ స్వామి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీ సూర్య నారాయణ స్వామి వారు బుధవారం బంగారు తిరుచ్చి పై తిరుమాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి దక్షిణాయన పుణ్యకాలం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు తిరుచ్చి పై కొలువుదీరి నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ లు రమేష్, ప్రసాద్, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేసి ప్రజలపై భారాన్ని తగ్గించాలి

సిపిఐ సిపిఎం నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకివచ్చిన కూటమి ప్రభుత్వం మరోసారి విద్యుత్ వినియోగంపై అక్రమంగా మోపిన రూ.842 కోట్లు సర్దుబాటు ఛార్జీలను మోపుతూ సదరన్, సెంట్రల్ పంపిణీ సంస్థలు చేసినతాజా ప్రతిపాదనలను తక్షణమే విరమించు కోవాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సిపిఐ సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి యస్.నాగరాజులు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసుకున్న సకీ ఒప్పందాన్ని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించి అధికారంలోకి వచ్చిన తర్వాత అదే ఒప్పందాన్ని కొనసాగించి స్మార్ట్ మీటర్లు ప్రక్రియను వేగవంతం చేయడం దుర్మార్గమన్నారు. దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. వామపక్షాల ఆధ్వర్యంలో దశలవారీగా మరోసారి విద్యుత్ పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా పోరాటం ప్రారంభమైందని అందులో భాగంగా చిత్తూరు జిల్లాలో కూడా జరిగే పోరాటాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లు పెడితే జరిగే నష్టాలపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. 2024 ఏప్రిల్ నుండి యూనిట్‌కు 40 పైసలు చొప్పున వినియోగదారుల నుండి అదనంగా వసూలు చేసిన ఇంధనసర్దుబాటు ఛార్జీలు రూ.2,787 కోట్లు వినియోగదారులకు తిరిగి చెల్లించాలనికోరుతున్నది. తప్పుడు లెక్కలు ఇచ్చి అదనపు ఛార్జీలు వసూలు చేసిన కంపెనీలపైచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే పెరిగిన కరెంటు బిల్లుతో నానా అవస్థలు పడుతున్న వినియోగదారులపైమరో రూ.842 కోట్లు సర్దుబాటు ఛార్జీల భారం మోపే ప్రతిపాదనలు చేయడందుర్మార్గం. ఈ తాజా భారం ప్రతిపాదనలను విరమించుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. అదనపు వ్యయానికి కూటమి ప్రభుత్వమేబాధ్యత వహించాలి. ప్రజలకు జవాబు చెప్పాలి. తాజా సర్దుబాటు ఛార్జీల ప్రతిపాదనలను ఉపసంహరించుకుంటూ నియంత్రణ మండలికి ప్రభుత్వం లేఖ రాయాలి. ప్రజలపై భారం వేయొద్దని డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వామపక్షాలు విద్యుత్ ఛార్జీలపై చేసిన పోరాటపుతున్న గత 15 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీల జోలికి వెళ్లలేదని తెలిపారు. మళ్ళీ ప్రస్తుత ప్రభుత్వాలు కార్పొరేట్లకు డబ్బులు కట్టబెట్ట డానికి పెంచుతున్నారని దీనిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు బాలసుబ్రమణ్యం జ్యోతిరావు జ్యోతి సిపిఐ నాయకులు గోపీనాథ్, దాసరి చంద్ర,మణి, విజయ్ గౌరి, కుమారి, జమీలాబీ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు దామోదరం, మహేష్, మణిరాజా తదితరులు పాల్గొన్నారు.

యస్వీయూలో పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో బుధవారం యస్వీయూలో తెలుగులో పిహెచ్.డి.చేసి, ముద్రించిన పరిశోధన గ్రంథాన్ని ఉపకులపతి ఆచార్య అప్పారావు ఆవిష్కరించారు. తిరుపతిలో నిఘా విభాగంలో పనిచేస్తున్న డా. సింగమాల చంద్రయ్య యస్వీయూ ఓఆర్ఐలో పిహెచ్.డి. పూర్తిచేశారు. వారు రాసిన 'రాచపూటి రమేష్ సాహిత్యం - పరిశీలన 'గ్రంథాన్ని వి.సి. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి పనులు చేస్తూ జీవనం సాగించే వారి జీవికలు ఇప్పటికీ పెద్దగా మారలేదని, వారి బతుకులను వర్ణిస్తూ ఎన్నో కథలు, నవలలు వచ్చాయన్నారు. జౌళి శాఖలో అధికారిగా పనిచేసే రాచపూటి రమేష్ చేనేత వృత్తికారుల జీవితాన్ని వివరిస్తూ రాసిన కథలపై పరిశోధన చేసిన డాచంద్రయ్య ఆ గ్రంథాన్ని పుస్తకం రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. వారు మరెన్నో పుస్తకాలు రాయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రంథకర్తతో పాటు ఓ ఆర్ ఐ డైరెక్టర్ ఆచార్య వి.సి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ రిజిస్ట్రార్ చంద్రయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పుష్పలత, డా నారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, డా నారాయణ గౌడ్, నిఘా విభాగం అధికారి వెంకటేష్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

బిఎల్ఓలు ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి

బంగారుపాళ్యం తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్

విశాలాంధ్ర-పూతలపట్టు: బిఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించాలని బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. పూతలపట్టు ఉన్నత పాఠశాలలో పూతలపట్టు నియోజకవర్గం బిఎల్ఓల సమావేశంలో బుధవారం బంగారుపాళ్యం మండల బిఎల్వోలకు ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో లేని వారిని గుర్తించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వాళ్ళు ఓటరు జాబితాలో లేకుంటే వారిని చేర్పించాలన్నారు. పూతలపట్టు మండలం నుండి ఓటర్ జాబితా పై ఢిల్లీలో ట్రైనింగ్ పొందిన బిఎల్ఓ ల చంద్రబాబు ఓటర్జాబితా గురించి క్షుణ్ణంగావివరించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్కి పూతలపట్టు నియోజకవర్గం ఈఆర్ఓ విజయలక్ష్మి పాల్గొని ఓటరు పై బిఎల్ఓ లకు సూచనలు అందించారు. ఎలక్షన్ డిటి మహేశ్వరి. డిప్యూటీ తాసిల్దార్ మునికృష్ణ. ఏ ఎస్ ఓ లు వరదరాజులు. బాబు. బిఎల్ఓలు పాల్గొన్నారు.

బహిరంగ వేలం ద్వారా ఆలయానికి రూ.81,25,200 ఆదాయం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజవర్గం ఐరాల మండలం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి కార్యాలయము నందు బుధవారం జరిగిన బహిరంగ వేలం షీల్డ్ టెండర్ ఆన్లైన్ టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయ వివరములు 1. తల నేరాలు ప్రోగు చేసుకొను లైసెన్స్ హక్కు ఒక సంవత్సరం కాల పరిమితి 71,00,000 రూపాయలు 2. కళ్యాణ కట్ట ఎదురుగా బంకు నిర్వహించుకుని లైసెన్స్ హక్కు (ఒక సంవత్సరం కాల పరిమితి) 5,00,200 రూపాయలు. 3. శివాలయం పార్కు మరియు ఆలయ పరిసరాలు ఫోటోలు తీసుకొని లైసెన్స్ హక్కు (5,25,200 రూపాయలు) ఆదాయము వచ్చినట్లు దేవస్థానం ఈవో పెంచల కిషోర్, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సాగర్ బాబు, చిత్తూరు ఏసి చిట్టమ్మ, ఏఈఓలు రవీంద్రబాబు, ప్రసాద్, హరి మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

40 ద్విచక్ర వాహనాలపై కేసు, రూ.50 వేలు జరిమానా

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి కరకంబాడి రహదారిలో ద్విచక్ర వాహనదారులపై జిల్లా రవాణా శాఖ వాహన తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ వాహన తనిఖీలలో ఉండటం గమనార్హం. ఈ వాహన తనిఖీలలో 40 ద్విచక్ర వాహనాలపై కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని, ద్విచక్ర వాహనదారులపై అపరాధ రుసుముగా 50 వేల రూపాయలను వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ద్విచక్ర వాహనదారుల అందరికీ రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తూ మొదటిసారి నమోదు చేసే వాహన తనిఖీ రసీదులకు అపరాధ రుసుము వసూలు చేస్తామని తదుపరి 2వ సారి ఇలాంటి మోటర్ వాహన నియమ నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో న్యాయ స్థానం నందు విచారించవలసి ఉంటుందని హెచ్చరించారు. వేగ పరిమితులకు కట్టుబడి వాహనాలు నడపాలని రహదారి పరిస్థితులకు అనుగుణంగా వేగ నియంత్రణ చేసుకోవాలని తెలియజేశారు. అలాగే భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న హెల్మెట్ ధరించాలని, కీలక అంశాలను ఆదేశించారు. ఈ వాహన తనిఖీలలో మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాసరావు, అతికానాజ్ తదితరులు పాల్గొన్నారు.

సుఖీభవకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు. ఓటమి ప్రభుత్వం రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు అనుబంధంగా ఆధార్ నమోదు చేయించే విధంగా అధికారులు సిద్ధం కావాలని తహసిల్దార్ శ్రీదేవి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం రెవిన్యూ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు హౌస్ హెూల్డింగ్ మ్యాపింగ్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకానికి ఆధార్ కార్డు అనుసంధానం చేసుకోలేనివారు, పట్టాదారు పాసు పుస్తకాలు తప్పుగా నమోదు ఉన్న పట్టాదార్ పాస్ పుస్తకాలు వివరాలు సంబంధించి సమాచారం సచివాలయం నందు ప్రదర్శించి ఉన్నది. రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆర్థికంగా భరోసా కల్పించేందుకు 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ప్రారంభించింది. చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు. ఒక్కో రైతుకు ఏటా రూ. 20 వేలు అందించనున్నారు. మొత్తం 3 విడతలుగా ఈ మొత్తాన్ని రైతు ఖాతాలో జమ చేస్తారన్నారు. పట్టాదారుడు మృతి చెందిన యెడల కుటుంబ సభ్యులపై ఈ కేవైసీ చేసుకోవాలన్నారు కేంద్రం పీఎం కిసాన్ కింద ఇచ్చే రూ. 6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి మొత్తం రూ. 20,000 ఆర్థికసాయం అందిస్తారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హతలు, వారి అర్హతల మేరకు అన్నదాత సుఖీభవ పథకం కు అర్హులుగా సిఫార్సు చేయడానికి రెవెన్యూ సిబ్బంది గుర్తించాలన్నారు. సచివాలయం లేక మీసేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది. వీఆర్వోలు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై ప్రజల్లో అవగాహన అవసరం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం వేంకటపతి నగర్‌లో సర్పంచ్ చిన్ని యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం క్షయ వ్యాధి నివారణపై జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర స్థాయి వైద్య నిపుణులు, అధికారులు పాల్గొని ప్రజలకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ భవాని సింగ్ కుశ్వాహ్ (డెప్యూటీ కమిషనర్, సెంట్రల్ టిబి డివిజన్, ఢిల్లీ) వారు మాట్లాడుతూ "క్షయ వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని, ప్రజలు జాగ్రత్తగా ఉండి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. రెండు వారాలపాటు దగ్గు, సాయంత్రం జ్వరం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే స్థానిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.దామినేడు మెడికల్ ఆఫీసర్ డా. ఉదయశ్రీ మాట్లాడుతూ క్షయ నిర్ధారణ అయితే ఆరోగ్య శాఖ ద్వారా ఉచితంగా ఆరు నెలలపాటు మెరుగైన చికిత్స లభిస్తుందని,ఈ చికిత్సను సక్రమంగా పూర్తి చేస్తే వ్యాధి పూర్తిగా నయం అవుతుంది అని వివరించారు. అనంతరం గ్రామ ప్రజలకు డ్రై ఫ్రూట్స్, పప్పు ధాన్యాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. ధీరజ్ (డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్), ధర్మారావు (పీఎం టీబీఎంబీఏ కన్సల్టెంట్), గంగాధర దాస్ (డ్రగ్స్ కన్సల్టెంట్),జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డా. శైలజ,దామినేడు మెడికల్ ఆఫీసర్ డా.ఉదయశ్రీ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.ధనలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ ఈ. అంజనబాయి, ఆశా వర్కర్లు పాల్గొని ప్రజలకు మార్గదర్శకాలు అందజేశారు. ప్రజల్లో అపోహలు నివృత్తి చేసి, సమర్థమైన చికిత్సను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

మండలంలో రెవెన్యూ యుద్ధాలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో రెవెన్యూ కు సంబంధించిన యుద్ధాలు జరుగుతున్నాయి. మండలంలో గత కొంతకాలంగా పొలాలకు స్థలాలకు అధిక ధరలు పలుకుతున్నాయి. ఈ కారణం చేత మండలంలోని సెటిల్మెంట్ భూములు డీకేటి భూములు గయాలు భూములు అమాయకులుగా ఉన్నటువంటి రైతుల భూములు ఎక్కడపడితే అక్కడ స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ గొడవలు కాస్త మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయానికి చేరుతున్నాయి. వందల సంవత్సరాల నుండి భూమి పట్టాలు పెట్టుకున్న వారు కొన్ని సంవత్సరాలు నుండి భూమిని సాగు చేసుకుంటునన్న వారి మధ్య ప్రధానంగా గొడవలు జరుగుతున్నాయి. పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నవారికి భూమిని ఇవ్వాలని కొందరు, సాగు చేస్తున్నాం కాబట్టి ఆ భూమి మాకే చెందుతుందని మరికొందరు, ఈ గొడవల్లో పాల్గొంటున్నారు.ఇది కాస్త చిలికి చిలికి గాలివానై పోలీస్ స్టేషన్ల వరకు వెళుతున్నాఇ ఇలాంటి కేసులు మండలంలో కోకొన్నలుగా బయటకు వస్తున్నాయి. వీటిని సామరస్య పరచడానికి సంబంధిత శాఖ వారు తన తలమునకులవుతున్నారు. ఈ క్రమంలోనే గతంలోని ఉద్యోగస్తులు చేసిన కొన్ని తప్పిదాల వల్ల కూడా ఈ సమస్యలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. అనేక పంచాయతీల్లోను ఇదే సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యలను కాస్త రంగు పులపడానికి అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు కొమ్ము కాస్తున్నాయి. ఇదే క్రమంలో మండలానికి చెందిన తీర్థం గ్రామవాసి నారాయణప్ప కుటుంబ సభ్యులు తాము పండించుకుంటున్న ఒక ఎకరా 17 సెంట్లు భూమి తమ గ్రామానికి చెందిన గోవిందస్వామి పాసుపు పుస్తకాలను చేసుకున్నాడని సంబంధిత ఎమ్మార్వోకి ఫిర్యాదు చేయగా, అదే గ్రామానికి చెందిన గోవింద స్వామి తమ తాతల కాలం నుండి ఆ భూమి తమకే చెందుతుందని దానికి సంబంధించిన పాసుపుస్తకాలు టైటిల్ ఐడీలు కిస్తీ పేపర్లు ప్రతి ఒక్కటి కూడా ఎమ్మార్వో ఆఫీస్ వద్ద చూపించడం జరిగినది. దీని ప్రకారము భూమి తనదంటే తమది అని ఇరువురు గొడవ పడడం జరిగినది. మండల తహసిల్దార్ ఎమ్మెస్ ప్రసన్న కుమార్ వీరి ఇరువురి సమస్యను సోమవారం తమ పంచాయితీ పరిధిలోనే పరిష్కరిస్తామని దీనికి సంబంధించిన సాక్షాలను ఆధారాలు అయినటువంటి డాక్యుమెంట్లను ఇరువురు పొందుప రచాలని తెలియజేయడం జరిగినది. అయినప్పటికీ ఈ గొడవ కాస్త పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి ఎఫ్ఐఆర్ కూడా బుక్ అయినది. ఇలాంటివి ఈ మండలంలో అనేక సమస్యలు ఈ మధ్యకాలంలో ఎక్కువగా నమోదవుతున్నాయి. మండలానికి చెందిన పరిసర గ్రామపంచాయతీలకు చెందిన రైతులు తమ తమ పాసు పుస్తకాలను మరియు పొలాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని, లేని పక్షంలో ఇలాంటి గొడవలే పునరావృతం అవుతాయని రెవెన్యూ అధికారులు తెలియజేస్తున్నారు.

గ్రామపంచాయతీ వర్కర్స్ నూతన సమితి ఏర్పాటు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుచానూరు గ్రామపంచాయతీ మేజర్ పంచాయతీ ఇందులో పారిశుద్ధ్య కార్మికులు 120 మందికిపైగా పనిచేస్తున్నారు. వీరికి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తిరుచానూరు గ్రామపంచాయతీ వర్కర్స్ జనరల్ బాడీ బుధవారం ఉదయం 10 గంటలకు జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి వైఎస్ మనీ తిరుచానూరు సిపిఐ కార్యదర్శి ఎం ఆర్ పల్లి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుచానూరు గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం లేదని సుప్రీంకోర్టు చెప్పిన విధంగా ఒక కుటుంబం బ్రతికి బట్ట కట్టాలి అంటే కనీసం 26 వేల రూపాయలు ఉండాలి అని చెప్పినా అది అమలు కావడం లేదని తిరుచానూరు పంచాయతీలో పద్మావతి అమ్మవారి దర్శనార్థం ప్రతిరోజు 50 నుంచి 60 వేల మందికి పైగా యాత్రికులు వచ్చి పోతున్నారని వారి వల్ల తిరుచానూరు పంచాయతీని పరిశుభ్రంగా ఉంచడం కోసం ఉదయం 4:30 నుండి సాయంత్రం వరకు పంచాయతీ కార్మికులు పనిచేయవలసి వస్తోందని పంచాయతీ కార్మికులకు ఇండ్ల స్థలాలు లేవని బాడుగ ఇళ్ళలో ఉంటున్నారని అద్దె లు చాలా ఎక్కువగా పెరిగిపోయాయని వీరికి పని ప్రదేశాలలో ప్రమాదం జరిగిన జబ్బులు వచ్చినా దెబ్బలు తగిలిన అనారోగ్యం పాలైన వారి వైద్య ఖర్చులకోసం ఈఎస్ఐ సౌకర్యాలు లేదని ప్రైవేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం కోసం అయ్యే ఖర్చును పంచాయతీ భరించడం లేదని అందుకోసం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో డి ఎల్ పి ఓ గారిని అలాగే జిల్లా పంచాయతీ అధికారిని మరియు జిల్లా కలెక్టర్ గారిని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందిస్తామని మా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులతో పాటు పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మునికృష్ణయ్య శ్రీనివాసులు ప్రసన్న విజయ్ హరిబాబు భాను ప్రకాష్ గంగయ్య చంద్రకళ మాతమ్మ తదితరులు పాల్గొన్నారు

ప్లాస్టిక్ వల్ల నష్టాలు మరియు పునర్వినియోగంపై ప్రదర్శన

విశాలాంధ్ర-పుత్తూరు: ప్లాస్టిక్ మన జీవితంలో భాగమైనప్పటికీ దాని వినియోగంపై నియంత్రణ లేకుంటే మన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య అన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా కళాశాల వృక్ష శాస్త్ర విభాగం మరియు కళాశాల ఇకో క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్లాస్టిక్ పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనశాలలో తప్పనిసరిగా వాడుతున్న ప్లాస్టిక్, అవసరం లేకపోయినా వాడుతున్నటువంటి ప్లాస్టిక్ వస్తువుల గురించి మరియు ప్లాస్టిక్ను పునర్వినియోగం చేసేటటువంటి విధానాల గురించి ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కోటేశ్వరయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ను కాల్చడం వల్ల హానికర వాయువులు విడుదల అవుతాయని, అలాగే ప్లాస్టిక్ వల్ల డ్రైనేజీకి ఆటంకం కలుగుతుందని ప్లాస్టిక్ ను అధికంగా వాడటం వల్ల క్యాన్సర్ తదితర ప్రమాదకర వ్యాధులు వస్తాయని అన్నారు. ప్లాస్టిక్వ్యర్థాలు భూమిలో క్షయం కావడానికి వందల సంవత్సరాల కాలం పడుతుందని, చెరువులు, నదులు సముద్రాలలో ప్లాస్టిక్ వల్ల చేపలో మొదలైన జంతువులు మరణిస్తాయని ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతవరకు తగ్గించాలని. తప్పనిసరి అయినప్పుడు పునర్వినియోగం చేయడం, రీసైక్లింగ్ చేయడం మొదలైన కార్యక్రమాలు చేయాలని ఇతర వక్తలుఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరు విద్యార్థులతో పాటు ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు, ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనశాలను సందర్శించి ప్లాస్టిక్ వినియోగం పట్ల అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జె.కోటేశ్వరరావు, ఇకో క్లబ్ కన్వీనర్ ఎస్.పద్మావతి ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుజన, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు అధ్యాపకులు డాక్టర్ ఆర్.బి.వాణిశ్రీ, డాక్టర్ శ్యామ్సన్ రాజు డాక్టర్ కందేరి శ్రీదేవి, డాక్టర్ వసంత కుమార్, టి.నరసింహులు, డాక్టర్ పి.హరిబాబు తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

'శ్రీసిటీ-బెంగళూరు' ఏసీ స్లీపర్ బస్సు సర్వీసు ప్రారంభం

విశాలాంధ్ర-సత్యవేడు: శ్రీసిటీ నుంచి బెంగళూరుకు డైలీ ఏసీ స్లీపర్ నూతన బస్సు సర్వీసు ప్రారంభమైంది. ప్రముఖ అంతరాష్ట్ర ట్రావెల్ సంస్థ గో టూర్ ట్రావెల్స్ అండ్ హాలిడేస్' దీనికి శ్రీకారం చుట్టింది. రాత్రిళ్ళు సౌకర్యవంతమైన ప్రయాణం కోరుకుంటున్న శ్రీసిటీ నివాసితులు, పరిశ్రమ నిపుణులు, ఇతర సందర్శకుల చిరకాల డిమాండ్ ను ఈ సర్వీసు నెరవేర్చింది. ఈ బస్సు ప్రతిరోజూ శ్రీసిటీ నుండి రాత్రి 8:30 గంటలకు బయలుదేరి ఉదయం 5:30 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుండి రాత్రి 9:00 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6:00 గంటలకు శ్రీసిటీ చేరుతుంది. తడ, సూళ్లూరుపేట, నాయుడుపేట, శ్రీకాళహస్తి, తిరుపతి, చిత్తూరు, కోలార్, హెూస్కోట్ మార్గంగా ఇతర కీలక పట్టణాలను కలుపుతూ ఇది ప్రయాణం సాగిస్తుంది. ప్రముఖ వ్యాపార కేంద్రంగా, పారిశ్రామిక నగరంగా శ్రీసిటీ వేగవంతమైన అభివృద్ధిని గుర్తించి, గో టూర్ ట్రావెల్ సంస్థ శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద ప్రయాణీకుల బోర్డింగ్ మరియు దిగేందుకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసింది. ఇది ప్రయాణ కనెక్టివిటీని, ప్రయాణికుల సౌలభ్యాన్ని గణనీయంగా పెంచుతుందని విశ్వసిస్తున్నారు. గో టూర్ సంస్థ ప్రస్తుతం చెన్నై-విజయవాడ మరియు చెన్నై-హైదరాబాద్ మార్గాల్లో మంచి సర్వీసులు నిర్వహిస్తూ ప్రయాణీకుల ఆదరణ పొందింది. దక్షిణ భారతదేశం అంతటా సేవలు విస్తరించేందుకు సంస్థ ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. డిమాండ్ మేరకు, శ్రీసిటీలో మరిన్ని సర్వీసులు నడిపే యోచనలో వుంది. టిక్కెట్ బుకింగ్ మరియు మరిన్ని వివరాల కోసం www.gotour.co.in వెబ్ సైట్‌ను సందర్శించవచ్చు.

మృతుని కుటుంబానికి బొజ్జల రిషితా రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిమండలం గంగలపూడి గ్రామంలో టీడీపీ నాయకుడు దుత్తలూరు శంకర్‌నాయుడు బుధవారం మృతి చెరందాడు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. టీడీపీ నాయకులు రంగినేని చెంచయ్యనాయుడు తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ద్రౌపతి దేవి సమేత ధర్మరాజస్వామి మహాభారత ఉత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం గ్రామంలో వెలసిన శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజ స్వామి ఆలయంలో మహాభారత ఉత్సవాలు జూలై 17వ తేదీ నుండి ఆగస్టు 4వ తేదీ వరకు ఘనంగా నిర్వహించను న్నారు. ఉత్సవాల ప్రారం భానికి ముందుగా ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక విద్యుత్ అలంకరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రానీ రెడ్డి హరికథ,రాత్రి శ్రీవెంకటేశ్వర కళానాట్యమండలి వారి నాటకాలతో భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలుగనుందని తెలిపారు. అంతే కాకుండా ప్రతి రోజూ భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని ధర్మకర్త ప్రసాద్ రెడ్డి ఆహ్వానం తెలిపారు.

వైసీపీ శవ రాజకీయాలు మానుకోవాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ శవరాజకీయాలను మానుకో వాలని టీడీపీ పట్టణాధ్యక్షుడు విజయకుమార్ అన్నారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మైనార్టీ నాయకులు డీఎస్పీ నరసింహామూర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు మరణాన్ని వైసీపీ నాయకులు సామాజిక మాధ్యమాల్లో ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డికి ఆపాదించడం తగదన్నారు. శ్రీకాళహస్తి నియో జకవర్గంలో ఎన్నడూ లేని విధంగా సధీరారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో, జరుగుతున్న అభివద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ దుష్టశక్తులు ఆయన వ్యక్తిత్వాన్ని కించపరచి ఖ్యాతిని తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డీఎస్పీ నరసింహామూర్తిని కలిసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తుల సామాజిక మాధ్యమాల ఖాతాలు, వారి వ్యక్తిగత వివరాలను రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇలాంటివి పునరావతం కాకుండా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకులుషేక్ జిలానీ, అస్మత్, బషీర్, అబ్దుల్, కరీం, షఫీ, జహీర్, అహ్మద్, జాకీర్, ముజీబ్, సాజిద్ పాల్గొన్నారు.

ప్రపంచ మామిడి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

మామిడి రైతుల సంక్షేమ సంఘం కన్వీనర్ ఉమాపతి నాయుడు

విశాలాంధ్ర-పలమనేరు: ఈనెల 22న జిల్లాలోని జడ్‌పి మీటింగ్ హాల్ నందు జరిగే ప్రపంచ మామిడి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఉమ్మడి మామిడి రైతుల సంక్షేమ సంఘం కన్వీనర్ ఉమాపతి నాయుడు కోరారు. ప్రపంచ మామిడి దినోత్సవం సందర్భంగా పట్టణం లోని మామిడి ర్యాంపు వద్ద మామిడి రైతులతో కలిసి ప్రపంచ మామిడి దినోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. మామిడి రైతులకు కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లాలోని మామిడి రైతుల గురించి మామిడి రైతుల సంక్షేమ సంఘం నాయకులు ఉమాపతి నాయుడు. సుబ్రమణ్యం నాయుడు. రామచంద్ర నాయుడు సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలో మామిడి రైతులకు లాభసాటి ధర ధర లేకున్నా కనీసం కొంత వరకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వం చొరవ చూపి ఫ్యాక్టరీ యాజమాన్యాలు 8 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం 4 రూపాయలు ఇస్తామని ప్రకటన చేసినప్పటికీ ఫ్యాక్టరీ యాజమాన్యాలు సిండికేట్ అయ్యి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించక రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం కొనుగోలు చేయక రైతులు సతమతమౌతున్నారు. వీటిపై ప్రభుత్వం చొరవ చూపి మామిడి రైతులకు ప్రాదాన్యత కల్పించాలని పరిశ్రమలు 8 ప్రకారం ఇవ్వాలని ప్రభుత్వం 4 రూపాయలు ఇస్తామని అమలుకు ఆదేశించారు. ఈనెల 22 న జిల్లాలోని జెడ్పీ మీటింగ్ హాల్ నందు జరిగే ప్రపంచ మామిడి దినోత్సవం సందర్భంగా ఈ ప్రాంతంలోని మామిడి రైతులు అందరూ విచ్చేసి ప్రపంచ మామిడి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం నాయుడు. రామచంద్ర నాయుడు. రాజేంద్ర నాయుడు పురుషోత్తమ నాయుడు. జానకిరాం లక్ష్మిపతి దేవేంద్ర రెడ్డి చైతన్య చక్రవర్తి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వర్షంలోను సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం ముసలిపేడు పంచాయతీ బత్తినయ్య ఎస్టీకాలనీలో బుధవారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి వర్షంలోను సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అవి అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఏవైనా సమస్యలుంటే చెప్పాలన్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్, మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

స్కూటర్ లారీ ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-చంద్రగిరి: లారీ స్కూటర్ ఢీకొన్న ఘటనలో స్కూటర్ లో వెళుతున్న తల్లి, కుమారుడికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. వివరా లు ఇలా ఉన్నాయి. సులభలో స్వీపర్‌గా పనిచేస్తున్న పేరూరు కి చెందిన శశికళ తన కుమారుడితో ఎపి 40 పిజి 1102 నెంబర్ గల స్కూటర్‌లో భాకరాపేట నుండి స్వగ్రామం పేరూరుకు సోమవారం బయలు దేరారు. చంద్రగిరి మండలం భాకరాపేట ఘాట్లో శశికళ వస్తుండగా తిరుపతి వైపు నుంచి భాకరాపేట వైపు వెళు తున్న ఖాళీ టిఎన్ 52 ఎడి 2463 నెంబర్ గల లారీ ఎదురెదురుగా వస్తు లారీ స్కూటర్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శశికళ (42), కుమారుడు ప్రణీత్ (14) ద్విచక్ర వాహనం నుండి కిందపడి తీవ్ర రక్త గాయాల య్యాయి. అదే రహదారిలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు క్షతగాత్రులను ప్రైవేటు వాహనాలలో చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ప్రస్తుతం వారు తిరుపతి సిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎఎస్ఐ పురుషోత్తం ఆచారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతులకు యూరియాను ఆర్‌బికేల ద్వారానే అందించాలి

విశాలాంధ్ర-పలమనేరు: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ రైతులకు యూరియాను అందు బాటులో రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగా బుధవారం పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయము నందు సరస్వతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివి మునిరత్నం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వివిధ రకాలైన రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు అందించే వారిని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించకుండా గ్రోమోర్ ద్వారా అందించడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. యువజన జిల్లా నాయకులు సోమరాజు, కవీశ్వర్, డివిజన్ కార్యదర్శి మణి, ప్రచార కార్యదర్శి నారాయణ శెట్టి, గౌరవ సలహాదారు పార్థసారథి మాట్లాడుతూ గ్రోమోర్ కు వచ్చే అరకొరా ఎరువులు కొంతమంది రైతులకే సరిపోతున్నాయని చాలామంది రైతులకు అందక పడి కాపులు కాయాల్సిన పరిస్థితి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది వర్షాలు సక్రంగా లేకపోవడంతో వ్యవసాయ బోర్లలో వచ్చే తక్కువ నీటికి రెండు ఎకరాలు పంట వేసే రైతు ఒక ఎకరా పంట పండిస్తున్నారని పేర్కొన్నారు. వాటికి కూడా ఎరువులు దుకాణాల్లో లేకపోవడంతో పంట దిగుబడి రాక రైతు అప్పుల పాలవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతు భరోసా కేంద్రాలకు యూరియాతోపాటు, క్రిమిసంహారక మందులు సకాలంలో అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూర శ్రీనివాసులు, వినోద్ కుమార్ అమ్మానుల్లా, సర్దార్, ఆనంద్, శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొలింపల్లి కట్టమీద ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని పంచాయతీ కొలింపల్లిగ్రామంలో నివాస మున్న భజంత్రీ నారాయణ కుమారుడు శ్రీనివాసులు బెంగళూరులో స్థిరపడి గ్రామం లో ఆంజనేయ ఆలయాన్ని నిర్మించాలని తన సొంత కష్టంతో రూపాయి రూపాయి పోగు చేసి ఆలయాన్ని సొంత నిధులతో అత్యంత వైభవంగా కొలింపల్లి కట్టమీద నిర్మించారు యధావిధిగా ప్రతి ఏడాది ఆంజనేయస్వామికి వివిధ రకాల పూలతో పండ్లతో ప్రత్యేక అలంకరించడంలో ఆరితేరిన భజంత్రీ శ్రీనివాసులు బెంగళూరు ఏ కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా పూల అలంకరణలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొని అదే తరహాలో పొలింపల్లి గ్రామంలో కట్టమీద వెలసిన ఆంజనేయస్వామి కూడా ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు ఉదయం తొమ్మిది గంటల నుండి ఉచిత అన్నదానాలు తీర్థ ప్రసాదాలు బోయకొండ మీదుగా వెళ్లే రహదారులు భక్తులు ఆపి తీర్థప్రసాదాలు అందించారు అలాగే సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా గ్రామంలోనూ చుట్టుపక్కల గ్రామాల్లోనూ మేళతాళాలతో ఊరేగించారు వాయిద్య బృందం చే పాట ఖచ్చేరి నిర్వహించారు వాయిద్య బృందంలో మూడు రాష్ట్రాల్లో అవార్డులు అందుకున్న గోపి బృందం చే పాట కచేరి ఏర్పాటు చేశారు చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు చిరస్థాయిగా కొలింపల్లి భజంత్రీనారాయణ కుటుంబులకు మంచి పేరు సంపాదించుకున్నారు ఈ కార్యక్రమంలో దేవన్న మురళి హరి చంద్ర వాసు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'సుపరిపాలనలో తొలి అడుగు' లో పూతలపట్టు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పూతలపట్టు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి సుపరిపాలనలో తొలి అడు గు కార్యక్రమం పూతల పట్టు నియోజకవర్గంలో జోరుగా సాగుతుంది. యాదమరి మండలం, 155- కమ్మపల్లె, పత్రపల్లె, సిద్దారెడ్డిపల్లె పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొన్నారు. అంతకుముందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మురళీమోహన్‌కి యాదమరి మండలం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు వివరిస్తూ వాటికి సంబంధించిన కరపత్రాలను పంచుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాట తప్పకుండా ఏడాది కాలంలోనే 80 శాతం పూర్తి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి మాత్రమే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదమరి మండల అధ్యక్షులు ముర్గార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, నాయకులు అమరనాథ్ నాయుడు, సుభాష్ నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నూతన శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో భక్తులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచండి

- టీటీడీ ఈవో జె.శ్యామలరావు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని అన్నమయ్య భవన్ కు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో భక్తుల కోసం మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో జూలై 22వ తేదిన భక్తులకు అందుబాటులోకి రానున్న నూతన శ్రీవాణి కేంద్రాన్ని అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆయన బుధవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటర్ వద్ద భక్తులు ఇబ్బంది పడకుండా టీ, కాఫీ, పాలు, తాగునీరు, పంపిణీ చేయాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. శ్రీవాణి టికెట్ల సమాచారాన్ని భక్తులందరికీ తెలిసేలా డిజిటల్ స్క్రీన్ల ద్వారా తెలియజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఏఎన్సీ, హెచ్‌వీసీ ఉప విచారణ కార్యాలయాల వద్ద జరుగుతున్న ఆధునీకరణ పనులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం తిరుమలలోని ఫుడ్ వాటర్ ల్యాబ్ ను తనిఖీ చేసి అక్కడ చేపడుతున్న పరీక్షల గురించి సిబ్బందితో ఆరా తీశారు. నాణ్యతలో రాజీ లేకుండా ఎప్పటికప్పుడు పగడ్బందీగా ఆహార, తాగునీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సుబ్రమణ్యం, డిప్యూటీ ఈవోలు వెంకటయ్య , భాస్కర్ సోమన్నారాయణ, డీఈ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుపతిలో మినిస్టర్ వైట్ 48వ స్టోర్, ఓట్టో 82వ స్టోర్ ప్రారంభం

పాల్గొన్న సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ పోతిరాజ్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి : చెన్నైకి చెందిన ప్రముఖ భారతీయ బ్రాండ్ మినిస్టర్ వైట్, భారతదేశంలో ధోతీలను ధరించే సంప్రదాయాన్ని పునరుద్ధరిస్తూ, తన 48వ ఎక్స్‌క్లూసివ్ బ్రాండ్ ఔట్‌లెట్ (ఈబీఓ)ను బుధవారం ఉదయం తిరుపతి గాంధీ రోడ్డులో ప్రారంభించింది. దీంతో నగరంలో ఈ స్టోర్ల సంఖ్య రెండుకు చేరింది. అదేవిధంగా, నగరంలోని ఎయిర్ బైపాస్ రోడ్డులో ఇదే సంస్థకు చెందిన ఓట్టో మెన్స్ వేర్ స్టోర్ ను బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ - సీఈఓ పోతిరాజ్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ప్రస్తుతం మినిస్టర్ వైట్ బ్రాండ్ దేశవ్యాప్తంగా 5,000కి పైగా మల్టీ-బ్రాండ్ ఔట్‌లెట్‌ల (ఎంబీఓలు) ద్వారా రిటైల్ విక్రయాలు చేస్తోంది. 2026-27 ఆర్థిక సంవత్సరం నాటికి 100 ఈబీఓలను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా మినిస్టర్ వైట్ బ్రాండ్‌కు చెందిన ఓట్టో క్లోతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ పోతిరాజ్ మాట్లాడుతూ, రెండేళ్లుగా ఎయిర్ బైపాస్ రోడ్డులోని తమ మొదటి స్టోర్ ద్వారా తిరుపతిలో ఎంతో ఆదరణ లభించిందన్నారు. ఆ ప్రోత్సాహంతోనే గాంధీ రోడ్డులో రెండో స్టోర్‌ను ప్రారంభించామని తెలిపారు. తమకు అండగా నిలిచిన వినియోగదారులకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.మినిస్టర్ వైట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శ్రీ సురేష్ రామసుబ్రమణియం మాట్లాడుతూ సంప్రదాయ దుస్తుల రంగంలో వినియోగదారుల విభిన్న అవసరాలకు అనుగుణంగా ట్రెండీ మరియు ఫ్యాషనబుల్ శ్రేణిని అందిస్తున్నామని చెప్పారు. అన్ని వయసుల వారికి, వివిధ సందర్భాలకు సరిపోయే షర్ట్‌లు, ధోతీల కాంబో-ప్యాక్‌లు, క్యాజువల్ మరియు పండుగలకు సరిపోయే కుర్తాలు, ఫాబ్రిక్ మెటీరియల్స్ ను అందిస్తోందన్నారు. వెస్ట్‌లు, బ్రీఫ్‌లు, పిల్లల దుస్తులను కూడా అందిస్తోందని చెప్పారు. తమిళనాడు మరియు పుదుచ్చేరిలో 32 స్టోర్‌లు, ఆంధ్రప్రదేశ్‌లో 6, తెలంగాణ మరియు కర్ణాటకలో 4 కేరళలో ఒక స్టోర్ ఉన్నాయని వివరించారు. ఈ బ్రాండ్ ఈ ఏడాది ఉత్తర భారతదేశంలో విస్తరించాలని ప్రణాళికలు రూపొందిస్తోందని, యూఎస్ఏ, యూకే, మిడిల్ ఈస్ట్ మరియు ఆగ్నేయాసియాలోని భారతీయ జనాభా ఉన్న అంతర్జాతీయ మార్కెట్‌లలో విస్తరణ కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు.ఓట్టో చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శ్రీమతి వర్ష పోతి శివశంకరన్ మాట్లాడుతూ ఓట్టో బ్రాండ్ స్టైలిష్ మరియు సౌకర్యవంతమైన పురుషుల దుస్తుల శ్రేణితో లక్షలాది వినియోగదారులను ఆకర్షిస్తోందన్నారు. పాన్-ఇండియా సినిమా నటుడు దుల్కర్ సల్మాన్ దశాబ్ద కాలంగా తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నట్టు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన నెల్లూరు సీఈఓ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : నెల్లూరు జిల్లా పరిషత్తు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) జె. మోహనరావు బుధవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వేంకటేశ్వర్ ని ఆయన చాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పర స్పర పరిచయాలు జరగడమేగాక, రెండు జిల్లాల పరిపాలనా తీరుపై అనుభవాలను పంచుకున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రత్యే కించి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, విద్యా, ఆరోగ్య రంగాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై చర్చలు సాగినట్లు సమాచారం. స్థానిక పరిపాలనలో విజయవంతమైన అమలుపై అభిప్రాయాలు పంచుకు న్నారు. ఈ మర్యాద పూర్వక సమావేశం ద్వారా పరస్పర సహకారం, పరిపాలనా నైపుణ్యాల మార్పిడి అభివృద్ధి చెందనుంది. భవిష్యత్తులో జిల్లాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఇద్దరూ ఆశించారు.

తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు : తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాల ని ఇందుకోసం బూత్ లెవెల్ ఆఫీసర్లు ఓటర్ల జాబితా రూపకల్పన, మార్పులు చేర్పులపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ చెప్పారు. బుధవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో జరుగుతున్న చిత్తూరు నియోజకవర్గ బీఎల్వోల శిక్షణ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా రూపకల్పనలో బిఎల్వోల పాత్ర కీలక మని, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలనను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఒక కుటుం బంలోని వారంతా ఒకే చోట ఉండేలా చూడాలన్నారు. సర్వే సంద ర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఓటర్ల జాబితాలో చిరునామా, ఇతర వివరాల మార్పులు చేర్పులకు సంబంధించి నిబంధనాలను కచ్చితంగా పాటించాలని, క్షేత్రస్థాయి పరిశీలన, తగిన ధృవీకరణ పత్రాలను జత చేయాలన్నారు. సర్వేలో పారదర్శకంగా వ్యవహరించాలని, పొరబాట్లు చేస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఏఎస్వో సౌందర్ రాజన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఈఆర్వో ఆర్డీవో శ్రీనివాసులు, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, రూరల్, అర్బన్ తాహసీల్దార్లు కులశేఖర్, జయప్రకాష్, ఎలక్షన్ డీటీ హిమగిరి, బీఎల్వోలు పాల్గొన్నారు.

టీటీడీ స్థానిక ఆలయాల్లో శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి శ్రీ గోవింద రాజస్వామి ఆలయం, శ్రీ కోదండ రామాలయం, శ్రీలక్ష్మి నారాయణ స్వామి ఆలయాలలో బుధవారం సాయంత్రం ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో దీనికి ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం నాటి నుండి టీటీడీ ఆదాయ వ్యయాలు, నిల్వలు, వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి ఏప్రిల్ నెలలకు మార్చారు. శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం.శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలోని బంగారు వాకిలి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి వారిని వేంచేపు చేసి సాయంత్రం ఆస్థానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పుండరీక వల్లి అమ్మవారి ఆలయం నుండి నూతన వస్త్రాలను విమాన ప్రదక్షణగా తీసుకు వచ్చి శ్రీ గోవిందరాజస్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, డెప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో భాస్కర నారాయణ చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.శ్రీ కోదండరామాలయంలో ....శ్రీ కోదండరామాలయంలో బుధవారం సాయంత్రం ఆలయంలోని గరుడాళ్వార్ ఎదురుగా శ్రీ సీతా లక్ష్మణ సమేత కోదండరాము లవారి ఉత్సవమూర్తులను వేంచేపు చేసి ప్రత్యేకంగా ఆస్థానం నిర్వహించారు.అనంతరం స్వామివారు హనుమంత వాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాళెం, ఐరాల, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.
వివరాలకు: 9490952134